Digitized in 2006
by
Thrinaina Informatics Ltd, Secunderabad, A.P., India.
(http://www.thrinaina.com)

From the original owned by
Sundarayya Vignana Kendram
and its partner Institutions

as part of the
British Library Endangered Archives Programme
supported by the
Lisbet Rausing Charitable Fund

Except for individual research purpose
any reproduction should be made with
written permission from the

Sundarayya Vignana Kendram,
1-8-1/B/25/A, Bagh Lingampally, Hyderabad - 500 044
Andhra Pradesh, India

COPYRIGHT STATEMENT

The copyright laws of the United States (Title 17, United States Code) and of India (Copyright Act of 1957) govern the making of photocopies or other reproductions of copyrighted material including foreign works under certain conditions. In addition, the United States extends protection to foreign works by means of various international conventions, bilateral agreements, and proclamations.

Under certain conditions specified in the laws, libraries and archives are authorized to furnish a photocopy or other reproduction. One of these specified conditions is that photocopy or reproduction is not to be used for any purpose other than private study, scholarship, or research. If a user makes a request for, or later uses, a photocopy or reproduction for purposes in excess of "fair use," that user may be liable for copyright infringement.

These institutions reserve the right to refuse to accept a copy order if, in their judgment, fulfillment of the order would involve violation of the copyright laws of the United States or India.

సూర్యనారాయణశాస్త్రి, మల్లాది

విదురనీతి

రాజమహేంద్రవరము, 1902

Record no. 302

Sūryanārāyanaśāstri, Mallādi

Viduranīti

Rājamahēndravaramu, 1902

Record no. 302

SUNDARAYYA VIGNANA KENDRAM
1-8-1/B/25/A, Bagh Lingampalli
Hyderabad – 500 044, Andhra Pradesh, India

Bibliographic Record Target

సూర్యనారాయణశాస్త్రి, మల్లాది.
విదురనీతి / ఇది మల్లాది సూర్యనారాయణశాస్త్రిచే రచియింపఁబడినది.-
రాజమహేంద్రవరము : కలావతీముద్రాక్షరశాల, 1902.
iii, 36 p. :20 cm.
Record no. 302

Sūryanārāyaṇaśāstri, Mallādi.
Viduranīti / idi Mallādi Sūryanārāyaṇaśāstricē
raciyimpam̐baḍinadi.- Rājamahēndravaramu :
Kalāvatīmudrākṣaraśāla, 1902.
iii, 36 p. :20 cm.
Record no. 302

35 mm microfilm
Image placement: IA (IIA) IB IIB   Date filming began:

Register
505
506
507
508
509
Reg. S-No 1
For REFERENCE ONLY

Bound with the Assistance of
Raja Ram Mohun Roy Library Foundation,
Calcutta.

శ్రీకృష్ణ దేవరాయాంధ్ర భాషానిలయము
సుల్తాన్‌బజార్, హైదరాబాద్. 1.

శ్రీమత్పర దేవతాయైనమః

శ్రీరస్తు

విదురనీతి

ఇది

కడియపులంక గ్రామవాసియు

అమలాపురము హైస్కూలునం

దాంధ్రోపాధ్యాయుఁడునగు

మల్లాది సూర్యనారాయణశాస్త్రిచే

రచియింపఁబడి,

కలావతీముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రకటింపఁబడియె,

రాజమహేంద్రవరము.

Copy Right.

1902.

Preface.

The great Telugu poet 'Thikkanna' the translator of ıe famous Epic 'Mahabharata', has, for some reason or ·her, left out a portion of 'Uthyogaparva' known as 'ithuranithi' or 'the precepts of Vithura'. It is, however, code of practical morals replete with wisdom, containing :inciples of guidance to the various classes of the Hindu ımmunity. At the instance of some of my friends, I have ıdertaken to fill up this gap in the Telugu Bharatha and ›rsify the instructive portion of 'Vithuranithi' in the full ›pe that it will receive the encouragement it deserves ·om the reading public and the wellwishers of Telugu iterature.

Moreover, suitable Telugu text books for the 3rd, 4th ıd 5th forms are not many and with a view to add to their ımber meeting all the requirements of the said classes, I ave published this work with the confidence that the)epartment will appreciate my labour and accord permission › introduce it in recognised schools as a text book for the lasses for which it is intended, as an incentive, for further fforts on the part of those like me who work in the field of he vernacular literature.

M. SURYANARAYANA SASTRI,
Assistant Telugu Pundit.
B. H. School
AMALAPURA

పీఠిక.

ఓ విద్వచ్ఛ్రేష్ఠులారా.

ఈవిదురనీతియను నీతికావ్యము శ్రీమహాభారతోద్యోగపర్వమునందలి ప్రజా
గర్వాంతర్గతమగు నొకభాగము, దీనిం దిక్కనసోమయాజి కథాసందర్భానుసారముగా

గించునపుడు గ్రంథవిస్తరభయమువలన సంగ్రహము చేసెను. అద్దానిం దెనింగింపుమని
త్రులు కొందరు ప్రోత్సాహము చేయుటచేఁ దెనిఁగింప సాహసించి పునరుక్తంబుల
ంచుట మొదలగు మార్పులతో హూణభాషాధ్యేతలగు బాలురకత్యంతోపయోగం
కటుల సాధ్యమైనంతవఱకు సులభశైలితో నిర్దుష్టంబగునటుల రచియించితిని. అయి
ప్రమాదపతితదోషంబులు గలవేని వానిం దిద్దఁజేసిన గుణగ్రాహులగు పండితప
కత్యంతానందంబుతో వందనంబులర్పించుచు పునర్ముద్రాపణంబున సవరించు
కొనుచున్నాఁడను.

ఇట్లు విన్నవించు బుధవిధేయుఁడు
మల్లాది సూర్యనారాయణశాస్త్రి

శ్రీరస్తు.

విదురనీతియను నీగ్రంథము నేనామూలాగ్రముగ విమర్శించితిని. ఇందు సుకవివరుని
కవితామార్దవమును సాహితీసారమును తేటతెల్లములగుచున్నవి. ఈకవి సంస్కృతాం
ధ్ర వ్యాకరణముల నెఱిఁగియుండుటచే నిందలి ప్రయోగములు కవిజనాదరణీయములై
యుండును. ఈయన బ్రహ్మశ్రీ చర్లబ్రహ్మశాస్త్రులవారి యొద్ద విద్యగరచు కాలమునుండియు
కవితాలతయంకురించి నానాటఁ గొనసాగి, యేతద్గ్రంథకుసుమగుచ్ఛముఁ బ్రసవించినందు
కు నాబాల్యమునుగనీయన నెరిగినను మిక్కిలి సంతసించుచున్నాఁడను. ఈగ్రంథము ప్ర
వేశపరీక్షకుఁ బోవు వారికి నవశ్యముగ స్వీకరణార్హమగునని నేనెంచెద. దొరతనమువారును
నిట్లంగీకరించవచ్చును. పెక్కువ్రాయుటవలన వాగ్వ్యయమే కదా.

కొండి భద్రాద్రిరామశాస్త్రి
శంతనూపాఖ్యాన శంబరాసురవిజయాది గ్రంథకర్త

శ్రీరామ సహాయము.

సీ. శ్రీయుతమల్లాది శిష్టకులోద్భవుండగు సూర్యనారాయణాఖ్య సుకవి
తెనుఁగున విదురనీతిని వ్రాసె మృదుమధురోక్తులదాని సమ్ముత్సుకతను
జదివి మనంబునఁ జాల సంతసమందె పాఠశాలల యందుఁ బఠనకావ్య
ముగదీని వాడిన మూఁడు నాల్గయిదవ తరగతులను నిదికరము వెలయు
ననితలంచెద శైలియందును రచనను బదగుంభనంబునఁ బాలకులకుఁ
దగులాభకారియై తనరును గావున విద్యాధికారులు వేగఁ బాఠ
శాలల దీనిని జదివింపఁగాఁ జేసి యిట్టిగ్రంథరచనకింక మీఁదఁ
బ్రోత్సాహమిడి లోకమునకుపకారంబు గలుగునట్లొనర్పఁబడఁ జేయ

తే. సర్వసర్వంసహాచక్ర శాసనుండు
గొంటెలను దీర్చి మేలొనఁగూర్చువాఁడు
భక్తజనపారిజాతమై పరఁగువాఁడు
నీశ్వరుఁడనుగ్రహించి రక్షించుఁ గాత.

అమలాపురము బోర్డుహైస్కూలు } చెన్నాప్రగ్గడ లక్ష్మీనరసింహము
౨౦-౧౨-౦౧ } సహాయోధ్యాయ

శ్రీరామ

మల్లాదివంశ్యకవిసత్తమసూర్యపూర్వనారాయణాఖ్యవిదుషానుసృతాద్యపద్య
ఆర్షీకృతాపి విదురనీతిరియం విదధ్యాద్విద్యార్థివర్గముదమాత్తగుణాస్తదోష్వా
యత॥ మృదుమధురపదాఢ్యా జాతివృత్తా విపరిణతాపి మదుక్తనీతిరేషా॥
రవికవిసుధియా రసోత్తరాలం శిశువితతేరుపకర్తుమాన్ధ్రవాచి॥

పేరి సుబ్రహ్మణ్యశాస్త్రి,
సంస్కృతపండితుడు.
B. H. School
AMALAPURA

ప్రస్తుతం అమలాపురము హైస్కూలులో సహాయాంధ్రోపాధ్యాయులుగా నున్న బ్రం॥ మల్లాది సూర్యనారాయణశాస్త్రిగారిచే రచియింపఁబడిన విదురనీతియను పుస్తకము మేమామూలాగ్రంబుగాఁ జదివితిమి ఇయ్యది నిర్దుష్టమగు చక్కని శైలితో చదువరులకు నీతిదాయకముగా నున్నది. ఇక్కవి సంస్కృతాంధ్రంబులయం దారితేరిన పాండిత్యముకలవాఁడు ఇక్కవి మాకు సతీర్థుండగుటచే నేతత్పాండిత్యము మేము విశదముగా నెఱుఁగుదుము పాణినీయ వ్యాకరణమునందుఁ గూడ నెక్కువ కృతపరిశ్రముఁడగుటఁ జేసిని వ్యాకరణవిరుద్ధంబులగు పదంబులును లేక మిగుల నిర్దుష్టముగా నున్నదని నొక్కి వక్కాణించుచు నింకను నిట్టి లోకోపకారంబులగు గ్రంథంబులొనర్ప గ్రంథకర్తను మిగుల ప్రోత్సాహ మొనర్చుచున్నారము.

ఇట్లు
కాళీసహస్రాద్యనేక సంస్కృతప్రబంధ కర్తలును
దేవీభాగవతాద్యనేకాంధ్ర ప్రబంధకర్తలును
శతావధానులునగు
తిరుపతి వేంకటేశ్వరులు.

260

ఓం
శ్రీమత్పరదేవతాయైనమః.

విదురనీతి.

ప్రథమాశ్వాసము.

శ్లో. శ్రీసజ్జ్ఞానమనాదికర్మభవదా బ్రహ్మాండసృష్టిస్థితి
ప్రధ్వంసేషు విధాతృకేశవమహేశాఖ్యైర్జగద్భ్రాంతికృత్
ఆనందాత్మకమద్వితీయమమలం పృథ్వ్యాదిభూతాత్మకం
ధ్యాయామ్యద్య ముముక్షుగమ్యమఖిలవ్యాసంగ్యహం బ్రహ్మతత్. ౧

క. శ్రీపాణినీయపారగు, నౌపనిషదముఖ్యభాష్యయజమానుదయా
రూపునినన్నప్రదుఁజ, శ్లోపాఖ్యబ్రహ్మగురువరోత్తముఁదలఁతున్. ౨

క. శ్రీరామునకున్ సముఁడగు, శ్రీరాముఁడు వెంకమాంబసీతకుసమయా
భూరిదయన్బతిభక్తిని, వారిని మాతాపితృత్వభక్తిభజింతున్. 3

ఉ. ఏమునికావ్యకన్యఁగనె నీభువినాసుతవేదరూపుఁడౌ
నేమునిపెంచెఁ బ్రేమఁ జదునెన్మిదికోశసమంబులొప్పఁగా
సామెగనయ్యెదానెయొగి నర్థమలంకృతులిచ్చియే కవి
స్వామియునట్టునాకుభవ్యవ్యాసునిఁగొల్చెదఁ గాళిదాసునిన్. ౪

క. భారతమాన్నిర్మించినపుం, భారతిరూపులనుగొలుతు వాగధినాథున్
నారాయణసముఁదిక్కన, గౌరీశోపము నరణ్యఘును నెఱ్ఱకవిన్. ౫

షష్ఠ్యంతములు.

క. శ్రీమంతునకున్ శాంకర, దామోదరరూపునకును దమశమగుణవ
ద్ధామునకు న్నిత్యునకుఁ, ద్రయీమంత్రజ్ఞేయునకుమహీనాథునకున్. ౬

అంకితము.

క. అతిసూక్ష్మాణూనునకున్, క్షితిధరవృద్ధునకు సర్వజీవాత్మునకున్
గృతినిసమర్పించెదనే, నతిసంతోషంబుతోడ హరిహారపతికిన్. ౭

వ. అని యిష్టదేవతా వందనంబు లొనరించి నాయొనర్పంబూనిన విదుర నీతి యను నీతికావ్యంబునకుఁ గథాక్రమం బెట్టిదనిన.

క. శ్రీసూర్యమండలాంత, ర్వ్యాసామానీశవృన్నివాసాసుఖలీ
లాసాదితబహువేషా, యాసర్వజగద్వికాసహరహరనాథా. ౧

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లని చెప్పందొడంగె. ౨

శా. శ్రీమంతుండు చతుస్సముద్ర పరిఖోర్వీస్వర్గరక్షైకసు
త్రాముండున్ ధృతరాష్ట్రుఁ డాఢ్యశతపుత్రప్రాభవుండున్ దయా
శామగ్నైకయశుండు యాచకజనాశాకల్పకల్పుండు సు
స్థేముండై సభలోన సంజయునిఁ బిల్చెన్ పాండవాపక్షుఁడై. ౩

వ. అంతఁ బద్ధాంజలియై యేతెంచి చెంతనిల్చియున్న సంజయునితో ధృతరాష్ట్రుం డిట్లనియె. ౪

గీ. ధర్మతనయుండు తమ్ములు ద్రౌపదియును
వననివాసంబున జ్ఞాతవాసమోలిఁ
గడపి యభిమన్యుముఖ్యులఁ గలసికొనుచు
వచ్చియున్నారు వారు పప్లావ్యమునకు. ౫

క. నీవట కేగి యుధిష్ఠిరుఁ, బావనిఁ బార్థుని గవలఁ బాంచాలినర
ణ్యావాసచింతఁ బోవఁగ, సేవించుచు సంజయుండ సేమమడుగుమీ. ౬

వ. అనిపలికి సముచితంబుగ నగదంబును జవాశ్వంబులనిచ్చి యెక్కి పొమ్మనిన నంత సంజయుండు. ౭

క. అరదము నెక్కి యుధిష్ఠిరుఁ, గరుణాకరుఁ గృష్ణుఁ జూడఁ గలిగెను మేలుం
బరసితి పుణ్యంబనుకొని, యరిగెను పప్లావ్యమునకు నధికోత్సుకుఁడై. ౮

సీ. అరిగి రథము డిగ్గి యచ్యుతుఁ గన్గొని మ్రొక్కి యతనితోఁ గూడి ధర్మసుతుని సభకుఁ
బోయి పాండవ పాదములకు మ్రొక్కుచు వారి చెంతను గూర్చుండి సేమమడిగి
తా వచ్చినట్టి వృత్తాంతమం దెల్పిన ధృతరాష్ట్రునకుఁ గ్రీడిఁ దెల్పెనంత
ధర్మజ కేశవుల్దనకుఁ జెప్పినమాటలవి విని యానతినందరథము

గీ. నెక్కి హస్తిపురంబున కేగుగంబి, రాజునకుఁ దెల్పఁ దను జేపురచ్చనను చు
వెడలె సంజయుఁ డంత నాథుఁ డుమదిని, గాఁ వ్యజిజ్ఞాస చేరేయి గడప లేక, ౯

గీ. సంజయుం డేమి చెప్పెనొ శుభమును బలుకఁ
డనుచు మదిలోనఁ దలపోసి యతిజవమున
విదురుఁ దోడ్కొని రమ్మని వేగఁ బనిచె
ద్వారపాలకు నొకనినంతట భటుండు. ౧౦

చ. విదురునియింటి కేగి శుభవీయనిపంపున సంజయోక్తిఁ దా
నెదఁ దలపోసి కౌరవమహీపతి యుష్మదభీక్షణాప్తుఁడై
నిదుర యొకింత లేక ననుఁ నీకడకంపెను నాన తండు సం
మదభర మొప్ప నిల్వెడలె మానవనాథునిఁ జూచు వేడ్కతోన్. ౧౧

వ. వచ్చి రాజగృహంబు సొచ్చి దౌవారికముఖంబుగాఁ దనరాక నెఱింగించి లోని చింతాక్రాంతుండగు నారాజునకు దండప్రణామంబు గావింప నా ధృతరాష్ట్రుఁడు దీర్ఘదర్శియగు నమ్మహాత్మునిఁ దన చెంత మనిచికొని యిట్లనియె. ౧౨

ఉ. ధర్మజు పాలికిం జని కృతజ్ఞుఁడు ప్రాజ్ఞుఁడు సంజయుండు స
న్నిర్మలచిత్తవచ్చి కడునింద లొనర్చి యజాతశత్రువా
క్యార్థముఁ జెప్పకుండ జనెనో కద గ్రామ్యము గామినంతటన్
జర్మము గాల్చుచున్నయది జాగరమున్గలిగించుచుండెడున్. ౧౩

ఉ. పాండవులొద్ద కేగి మన పాలిటి కాగతుఁడైన సంజయుం
డొండొకమాటయేమి సభ నూదునటంచు శరీరమంతటన్
మండుచునుండె హృద్వ్యథయు నిద్రయొకించుక లేమిఁ జేసియో
పండితభూమిమర్త్య యిసుభద్రముగంటివె చెప్పుమేర్పడన్. ౧౪

వ. అనిన విదురుండు. ౧౫

చ. ఇలబలశాలితోడ నెదురేగెడు హీనబలుండు నన్యకాం
తల నెదఁ గోరువాఁడపహృతస్వుఁడు చౌర్యసమర్థుఁడన్న వీ
రలు గతనిద్రులౌదురు ధరావరయుంటివె వీరిలోన న
న్యులధనమున్ హరింపఁ దలఁపుంచితివే కత మెద్ది మేల్కొనన్. ౧౬

క. అనవిని ధృతరాష్ట్రుండనె, వినుకౌంతేయాగ్రజో క్తివినకునికంజిం
తను జెంది ధర్మమునీ, తిని రాజర్షికులవర్య తెలియం జెపుమా. ౧౭

చ. అనవిదురుండు పల్కె సకలావని నాథుఁడు ధర్మకోవిదుం
డును శుభమూర్తి స్వచ్ఛయశుఁడున్ జితసత్యుఁడు ధర్మరాజు గా

నని నినురాజ్యమానుటకనర్హునిగా నుదేదా నెఱింగిన
త్యానయదయాన్వృశంస్యపరుఁడై భువినీకిడిగాఁడె నొందఁడే. ౧౮

గీ. శకునిరాధాత్మజాత దుశ్శాసనాగ్ర, జాతదుర్యోధనాది శీర్షంబులందు
రాజ్యమిడి సిరిఁగోరఁ గౌరవమహీశ, తలఁచితివి కాని చెల్లదధర్మ మగుట. ౧౯

క. తనుఁదానెఱుఁగుట యోరిమి, యును బేదలకిడుట వేగ మొందమి యనుతే
నినరులు తగరీపదవికి, వినుజ్ఞానము లేమి దాని విధ మెల్లన్నన్. ౨౦

చ. జనహితకార్యసంతతిని సల్పుచుఁ గ్రోధము గర్వముజ్జ్వసి
గ్గును జననింద్యసేవనము కుత్సితబుద్ధియు నాత్మసంస్తవం
బను నివిలేక దానపరుఁడై సదయుండును శ్రద్ధధానుఁడౌ
జనుఁడిలఁ బండితుండని ప్రశంసకు నెక్కును కౌరవేశ్వరా. ౨౧

చ. పరధనలోలుపుండు భయవంతుఁడు వృథ్యసమృద్ధివిఘ్నసం
ఘారకుఁడు గాక యెవ్వఁడు స్వమంత్రితమంత్రణ కార్యసంతతిన్
బరులకెఱుంగనీక తనపాలిటి కార్యముఁ జక్కఁజేయు నా
నరుఁడిలఁ బండితుండని జనంబులు మెత్తురు కౌరవేశ్వరా. ౨౨

ఉ. ఏ మనుజుండు పండితసమీడ్యుఁడు సంస్కృతిసాగరంబునన్
భ్రామలనెన్ని జెందిన విపక్వమనస్కృత ధర్మమర్థమున్
గామముకంటె శ్రేష్ఠమని గాంచి మదిన్విడనాడకుండునో
యా మనుజుండు తత్త్వవిదుఁడంద్రు జనంబులు మానవేశ్వరా. ౨౩

క. మీరి వపనులకొడంబడ, కేరినినిందింప కాత్మహితకార్యములన్
సైరించుకొనెడు పూరుషుఁ, డారయ నైహికసుఖంబు హస్తిపురీశా. ౨౪

చ. వినుటగురూక్తవాక్యమును వేగముఁ జెందక సావధానతన్
వినియదిమానసంబున జపించుట పిమ్మట తత్పదార్థముం
గనుటయు దానఁగార్యమనఘంబుగఁ జేయుట ప్రస్తుఁడయ్యుఁడా
మనువచియింపకుండుటివి ముఖ్యగుణంబులు కౌరవేశ్వరా. ౨౫

క. పోయినదానికిఁ దాఁదల, పోయడ కార్యార్థములకుఁ బోడాపదలన్
బాయడు ధైర్యము దీనుల, రోయడు తత్త్వజ్ఞుడగు నతండు మహీశా. ౨౬

గీ. ఆదినది సాధ్యమిది యసాధ్యంబటంచుఁ
దలఁచి వర్తించుఁ గార్యమధ్యమున నిలువ

డర్థనిమిత్తంబునైన నిరర్థకముగఁ
గడపడిలఁగోవిదారుఁడు కౌరవేశ. ౨౭

చ. గురుహితశాంభవోత్తములకున్ హితమాత్మవిభూతిదాయకం
బౌరులకుఁ గీడొసరఁగనిదియున్ దగుకార్యముఁ జేయుచుండి త
న్నొరులు నుతింపనుబ్బక దురుక్తులఁబల్కినఁ జింతలేక లో
తరయఁగనీక గాంగసలిలాశయభంగిఁ జరించు నాఁతఁడున్, ౨౮

మ. ధరనూహించి తుఁడన్నిభూతముల నస్థైర్యంబు గానెంచున
న్నరుఁడున్ గర్మములందు యోగమును సన్మానించు వాఁడన్నిటన్
సరసోపాయ మెఱుంగువాఁడు మృదుభాషాశాలి తత్కాలపా
కస్ఫురణుండౌ శుకవీశ్వరుండను యశస్స్ఫూర్తిన్ బ్రకాశింపరే. ౨౯

గీ. నీతిశాస్త్రంబు పఠియించి నీతులెల్ల
బుద్ధివశ్యంబులుగఁ జేసి బుధజనేష్ట
మార్గమునఁ బోవుచుండెడు మానవుండు
పొందునిహపరసౌఖ్యము లృపడమిలోన. ౩౦

క. అనధీతవిద్యుఁడతిశయ, ఘనుఁడు సజస్మాదికర్మకలితుండును నే
రని యెత్తునెత్తు పేదయు, విను నీరలు మూఢులండ్రు వేత్తలు ధరణిన్. ౩౧

శా. ఆత్మార్థంబుఁ బరిత్యజించి యితరార్థాసక్తుఁడౌ మర్త్యుఁడున్
స్వాత్మీయాశ్రితకార్యభాగమున మిథ్యాలాపము ల్పల్కువాఁ
డాత్మోద్ధత్య మెఱుంగ శుద్ధులఁ బోరాడంగఁ గాల్దివ్వువాఁ
డాత్మాజ్ఞానుసరున్ద్యజించి యితరున్ బ్రార్థించువాఁడున్ ఖలుల్. ౩౨

ఉ. శత్రువునాత్మమిత్రునిఁగ సజ్జనుఁగా మదిఁ గాంచు మిత్రునిన్
శాత్రవబుద్ధిఁ జూచి కడుశాసనపాత్రునిఁ జేయు సజ్జనా
మిత్రములై కృత్యముల మెచ్చును బండితమైత్రిఁ జేయఁడో
క్షత్రియవర్య తాదృశనృశంసుఁడు మూర్ఖుఁడు గాకపోవునే. ౩౩

గీ. తల్లిదండ్రులకతిభక్తిఁ దర్పణాది
కృత్యములఁ జేయనట్టి నిర్ఘృణుఁడు దేవ
పూజఁ జేయనివాఁడును పొందకలయు
నట్టి చెలికానిఁ బొందని యతఁడు ఖలులు. ౩౪

ఆ. పిల్వఁబడక పరుల కొల్వున కేగుట పల్కఁ, బడక మున్న పల్కుటయును
మేలు మఱపరికిని మేలుఁ జేయుటయును, మూఢగుణము లివ్వి భూమినాథ,

క. తనవడవడిఁ దా నెఱుఁగక, జనములతప్పులను వెదకఁ జనువాఁ డును భూ
మినిశక్తిహీనుఁడైదు, ర్జనతఁ గోడంబ డెడువాఁడు జడులు నరేశా. ౩౬

శా. ధర్మార్థాదిహితంబుగాని తనచిత్తంబార యన్ లేక ని
ష్కర్ముండై యలభ్యము క్తిమదిలోఁ గాంక్షించువాఁ డెల్లదు
ష్కర్మప్రీతులఁ గాచి సజ్జనుల నాశాసించు మర్త్యుండు ని
ర్ధర్మున్ నిర్దయుఁ గొల్చుచున్నతఁడు మూర్ఖస్వాంతులో కౌరవా, ౩౭

మ. ధనమైశ్వర్యము విద్యయుం గలిగి సద్దాక్షిణ్యుఁడై బంధుని
ర్ధనులన్ బ్రోచుచునుండువాఁడె కను స్వర్గప్రాప్తివాఁ డేయుఁ గో
ధనుఁడౌ గాక యొకండ తాఁ గుడిచి సద్వస్త్రంబుఁ దాఁ గట్టి భృ
త్యులకే బిచ్చము వెట్టునట్టి మనుజుండుర్విన్ యశంబొందునే. ౩౮

ఆ. చేటు గలుగు పనులఁ జేయు నొక్కఁడ దాని
ఫలము ననుభవింత్రు పదుగురిలను
ఫలముఁ గొనినవారు పడయరు పాపంబు
పనినిఁ జేయువాఁడె పడయు నధిప. ౩౯

గీ. విను ము విలుకాని చేతిదౌ విశిఖ మొకనిఁ
జంపు గుఱితప్పకుండినఁ జనిన జనును
నీతిశాస్త్రజ్ఞుఁడగువాని నీతిమతియొ
చాల మరాష్ట్రంబు రాజును సేనతోడ. ౪౦

సీ. మొనటఁ గృత్యాకృత్యములు బుద్ధిచేఁ గని సామాద్యుపాయ సత్సాధనమున
శత్రుముఖ్యుల వశ సంచారులుగఁ జేయుటింకన్ ద్వగాది పంచేంద్రియముల
విజయించుటయు సంధి విగ్రహాదులమదిఁ దలఁచుట వెలఁది జూదంబు వేట
పరుష వాక్యము దండ పారుష్యమర్థదూషణమను నేడు వ్యసనములందు

గీ. దగులకుండుటయును రాజధర్మములివి
యిట్టులవర్తించునట్టి నరేశ్వరుండు
పొందు నిహపర సౌఖ్యము లుర్విమీఁద
గాన నిటు పోవఁ గాఁదగుఁ గౌరవేశ, ౪౧

గీ. విషము నైన నుడింపంగ విధులు గలవు
తూపు గాయంబునకునుండు దొరకుఁ గాని
మంత్రివిప్లవమున కిల మాఱు లేదు
రాజ వదిపాడుచేయు పరాష్ట్రకముగ. ౪౨

గీ. మధురవస్తువు తినుటయు మార్గమందు
నడచుటయు గూఢ కార్యచింతనము జనులు
నిద్రవోయెడుపట్టున నిద్రలేక
యుండుటయు కూడ నొకనికి నుర్విలోన. ౪౩

క. సరిలేనిది సంస్కృతిసా, గరతరణంబునకు నావ కడు సేవ్యముని
ర్జరపురికిని సోపానం, బరయఁగ సత్యంబు వినుము హస్తిపురీశా.

మ. శమమే తేజము సద్యశం బొసఁగు నాశాంతంబె దుశ్శత్రువి
శ్యముఁ జేయున్ సుగుణంబొసంగు మిగులన్ సామర్థ్యముం గూర్చు సా
శమమే భూషణమౌను హస్తినగరీశా భూమిలోనట్టి శాం
తము చేవర్తిలునట్టివానికి సమస్తంబున్ గరస్థంబగున్. ౪౫

మ. పరమాధర్మవ్రతముం గళపడియు సర్వశ్రేష్ఠమౌ శాంతమున్
సరసంబుత్తమమైన విద్య మదికిన్ సంతోషదంబయ్యెడున్
బరధర్మంబగు నాయహింస సుఖ సంప్రాప్తప్రభావమౌ నన్నిటన్
ధరలోఁ జేడువక్షమం దసమి బాధాదాగ్ని తుల్యంబుగాన్. ౪౬

గీ. అతిపరాక్రమశాలిగానట్టి రాజు
నధిక దేశంబు తిరుగని యట్టి విప్రు
నిద్దరిని వీరినణఁగించు నిద్ధరిత్రి
ప్రసవమగు పాము గుడ్డుల మెసఁగు కంణ, ౪౭

క. వినువరుఁడు రెండువిధముల, జనవంద్యుండనఁగఁ బరఁగు జగతీనాథా
వినఁదగిన పల్కుఁ బల్కుట, జననింద్యంబులను జేయఁజనకుండుటచేన్

గీ. పెద్దకోరిక గలిగిన పేదకార్య
సక్తచిత్తుఁడు గాని సంసారికార్య
సక్తుఁడౌ యాచకుఁడశాస్య శాసకుండు
వీరలన్నిటఁ జెడుదురు వినునృపాల, ౪౯

గీ. శమముతోఁగూడి సత్యమార్గమున నడచి
పాలనము సేయుచుండిన ప్రభువరుండు
రిక్తుఁడయ్యును దనకున్న రీతిఁ బేద
జనులకిడువాఁడు సుగతికిఁ జను దురధిప. ౫౦

క. న్యాయము తప్పక పొందిన, యాయమునకు రెండు త్రోవ లరయవలయుఁ దాఁ
జేయుట పేదకు దానము, సేయకునికి యధిక ధనికి శ్రీమంతుండా. ౫౧

క. అర్థులకు దానమొసఁగని, వ్యర్థజనిన్ విత్తపూర్ణు నధిపతి నిదప
స్వార్థకము గాని దేహిని, నిర్ధనునిన్ జనములెల్ల నిందింతురిలన్. ౫౨

క. యోగాభ్యాసముచే గత, రాగుండగు యతివరుండు రణభూమికిను
ద్వేగము గా శత్రుల కెదు, రేగి మృతుండైనవాఁడు నినభేదులుగా. ౫౩

చ. అమరఁగ సామమూలమున నాప్తులఁ జేయుట యుత్తమంబు దా
నమునను భేదమూలమున నమ్రులఁ జేయుట మధ్యమంబు యు
ద్ధమున జయించి శత్రువుల దాసులఁ జేయుట నీచమీ యుపా
యముల సమాశ్రయింతురు ధరాధిప యుత్తమ మధ్యమాధముల్ ౫౪

క. తనుఁ గొల్వనట్టి భార్యయు, తనపనులం జేయనట్టి దాసుఁడు దుర్నీ
తిని నడచుకొడుకునుండిన, వినుసంసృతికంటె వనము వేఱొకలదే. ౫౫

ఉ. పరవనితారతంబునకుఁ బాల్పడఁ జేయును గామమున్నఁ గ్రో
ధరసము గల్గినన్ సుజనతం జెలిమిం దొలఁగించు లోభమో
పరధనచౌర్యపద్ధతి కుపాయకరంబగు గాన నాశకృ
న్నరకపథత్రయంబు నరనాథ త్యజించుట యుత్తమంబగున్ ౫౬

ఆ. ఆధిపత్యముకంటె నతిసౌఖ్యదము పుత్ర, సంపద కధికమౌ సంతసంబు
శత్రుపరిత్యాగసమమైన కరుణయు, గానరాదువహీని గౌరవేశ. ౫౭

క. తనుఁ గొల్చువాని నెప్పుడు, తనయందతిభక్తి గలిగి తన రేడు వానిన్
నినుశరణమొందనానని, యనువానిం గావనొప్పు నధిపనయునకున్. ౫౮

క. బలవంతుఁడైన రారా, జిలమంత్రము జేయ బుద్ధిహీనులతోఁ జం
చలశీలులతో రణభీ, తులతో స్మిత తరళజనులతోఁ దగదధిపా. ౫౯

గీ. అధికసంపన్నుఁడైన గృహస్థునింట
జ్ఞాతియగు పెద్దయొక్కఁడు సత్కులీనుఁ

డగు సమీపస్థుఁ డొక్కఁ డనర్థసఖుఁడొ
కండు ననపత్య సోదరియుండవలయు. ౬౦

గీ. తపము సేయుట మౌనంబు దాల్చుటయును
జన్నమగ్నుల నిల్పుట చదువుటయును
చిత్తమున నెట్లు తలఁచి తాఁ జేయుచుండు
నట్టిఫలముల నవియిచ్చు నవనినాథ. ౬౧

గీ. దేవసంకల్ప మతిశాలి భావములను
బండితనయాఘనాశనపద్ధతులను
దెలియఁ జెప్పెను శక్రుకి దేవగురుఁడు
వానిఁ గొన్నిటిఁ జెప్పెద వసుమతీశ. ౬౨

చ. జనకుఁడు తల్లియాత్మము కృశానుఁడు సద్గురుఁడన్న యిట్టి యై
దనలములన్ ప్రయత్నమున నర్చన సేయుచు దేవభిక్షుస
జ్జనపితృదేవతాతిథుల సంతత తృప్తులఁ జేయుచున్న యా
జనుఁడు మహీశ్వరా వినుయశంబును గాంచెడు నిందునందునన్ ౬౩

గీ. వినుము కౌరవనాథ యివ్విధము నొకటి
శత్రుమిత్రులు మధ్యస్థజనులు పేద
యాచకుండును దాసుండు ననఁగ పేర
లైదుగురు రాజునెప్పుడు నాశ్రయింత్రు. ౬౪

క. నరునకుఁ బంచేంద్రియములకు, నరయంగా ఛిద్రమొకటి హరియించుటజ్ఞా
నరసంబెట్లన సలిలము, హరియించిన కరణిఁ జర్మయంత్రము వలనన్. ౬౫

ఆ. నిదుర కునికిపాటు బెదురును బనిజేయ
నలపు కినుక మాంద్యమనఁగ నిట్టి
యాఱు గుణము లెప్రడు నైశ్వర్యకాముండు
విడువవలయును కురువీర వినుము. ౬౬

చ. చమువుల వేర్పు నేరుపది చాలని ఋత్విజయు జారభార్యయుం
జదువని యట్టి ఋత్విజుఁడు సాధుల బ్రోవని రాజునూరిలో
నెనగల గోపకుం డడవికేగెడు నాపితుఁడన్న యీయార్వు
స్వదలుట యొప్పు భిన్నమగు నావను వారిధిఁ ద్రోసినట్లుగాన్. ౬౭

క. పురుషుండొలుతెలుంగుల, నరయు యశంబెట్లనంగ నధికశ్రుతమయ్యు
బరనింద సేయకుండుట, పరదానము నిజముగ్ర్యతియు పౌరుషమధిపా. ౧౮

గీ. అర్థకరియగు విద్యయర్థాగమంబు
వశ్యపుత్రుండు ప్రియయగు భార్యరోగ
హీనతయు సత్యభాషణ మిట్టి యారు
గుణములతిసౌఖ్య కరములు కురుమహీశ. ౧౯

ఉ. చోరులు వైద్యులర్థులును సుందరులున్ బ్రభువుల్ సుధీవరుల్
వీరలుపూరితార్థమద వేష్టితమానుష రోగబద్ధసం
సారివిశేషకాముకవిశక్యవివాద జనాతిమూర్ఖవృత్తౌ
త్కారణజీవులైమదిని గాంతురభీష్టము కౌరవేశ్వరా. ౨౦

క, గోవులఁగాచుటఁ బ్రభువుల, సేవించుటఁ జెలిమిఁ గృషినిఁ జేయుటఁ బత్ని
భావము గాంచుట విద్యల, భావంబుంగనుట శ్రద్ధఁబడయఁగవలయున్.

మ. జననిన్ జాయను నావడాతను సదాచార్యున్ భిషక్ఛ్రేష్ఠునిన్
జనముల్ గొందఱు నింద సేసెదరిలన్ జాయన్ వయఃకామనా
శనముందీరము నరముల్ సకలశాస్త్రంబుల్ నిరోగత్వముం
గనియాపూఁఖలు లెంతకైన నొడిరియుగ్రన్ సిద్ధులౌదుర్గదా. ౨౨

గీ. స్వగృహవాసంబున సతిప్రవాసమప్పు
లేమిసత్సహవాసంబు భూమికలిమి
తెవులు లేమియునననారు భువినరేశ
యధికసౌఖ్య ప్రదంబు లటంద్రు బుధులు. ౨౩

గీ. సంశయంబును గోపంబ సహనమతవి
చారమితరాన్న భుక్తియు సంతసంబు
లేమియననారువిధములు భూమినాథ
యధికదుఃఖప్రదములనియందురు బుధులు. ౨౪

క, బ్రాహ్మణహింసయునర్థి, బ్రాహ్మణనిందయును మఱుపుపండితులయెడన్
బ్రాహ్మణధన హరణంబును, బ్రహ్మద్వేషంబు నరకపథమగునధిపా. ౨౫

క. మతిసుకులీనతదమమును, శ్రుతము పరాక్రమము నమితశుచిభాషణముస్
గృతవిజ్ఞతయును దానం, బటికీర్తి ప్రదములందురవనీనాథా, ౨౬

క. ద్వారములుగలవుతొమ్మిది, ధారకములు మూఁడు సత్వ శమముల్ రజముల్
పూరుషుఁడొక్కండాశ్రితుఁ, డారయశబ్దాది సాక్షులైదుగురుతగన్ ౨౭.

ఆ. అనుచునిట్టిదేహమును గృహభంగిగా
నస్థిరంబటంచు నాత్మలోనఁ
దలఁచువట్టి ఘనుఁడు తత్త్వజ్ఞుఁడనివానిఁ
బొగడుచుంద్రు జనులు పుడమిలోన. ౨౮

గీ. మిద్యవృత్తుండు నతిధనవంతుఁడమిత
భోజనుండును బరమలుబ్ధుండు భీత
మానసుండును కుత్వరమాణుఁడనఁగ
వీరలపకీర్తిఁగాంతురు వినునృపాల. ౨౯

శా. కామక్రోధములన్ జయించిజన సంఘస్వస్తికృత్కార్యముల్
క్షేమంబొప్పఁగఁ జేయుచున్ గుజనులన్ శిక్షించుచున్ సర్వవి
ద్యామేయాసము లైన పండితుల వాక్యంబుల్ ప్రశంసించునా
శ్రీమంతుండగు రాజవర్యుఁడె సుకీర్తింగాంచునీభూమిలోన్. ౩౦

క. మున్నొకతఱి ప్రహ్లాదుఁడు, ఛన్నొందసుధన్వునకును జెప్పినరీతిన్
సన్నుతపుణ్యచరిత్రా, కొన్నిటిజెప్పెదను రాజగుణములువినుమా, ౩౧

గీ. దుర్బలులతోడఁ బోరాటఁ గోఱకుటయును
బుద్ధిపూర్వము రిపుచెంతఁ బొందకుండు
టవసరముఁ జూచి శత్రుననుచుటమిత
బలులతో సంధిసేయుట యిలనృపాల. ౩౨

క. ఆపదలగణనసేయక, యేపట్టునగాని కష్టమెనఁదలఁపక స
ద్వ్యాపారములందగిలిన, భూపాలుని రిపులు గెల్వఁ బోలరు భూపా. ౩౩

గీ. పనులు లేకుండ దేశముపాలు గాక
పాపబుద్ధులతో సహవాసి గాక
దుష్టగుణములనెల్లఁ దాఁదొలఁగఁ జేసి
సంచరించెడువాఁడు సజ్జనుఁడు వినుము- ౩౪

క. తనునోరులుపూజసేయమిఁ, గొనడెదఁ గోపమునుఁ జేయఁగొనకొనదర్థం
బును ధర్మకామములదా, ననుజేసి యథార్థవాదినరుడు మహీశా, ౩౫

మ. మదిఁజల్లారిన వైరపావకముఁ దామండింపఁ జేయుండుశా
ఁగొదవం జెందిన నీచకార్యములఁ గైకోఁబోడు సౌఖ్యాత్ముఁడై
మదభూయిష్ఠుడు గాడు దుఃఖములనే వర్త్యుండు ప్రాపించిన న్
మదిలో సంతసమొందఁ డర్థికిడి సంతాపింప డాఢ్యుండిలన్ ౫౬
ఉ. దేశముకాలమున్ స్వకులదేశిక భావము గాంచి వర్తిలున్
దేశము నేలువాని యెడదిమ్మరి గాడతి మోహదంభముల్
పైశునమత్సరంబులను బాయును సంఘములోడి వైరమున్
నాశముఁ జేయునెట్టి నరనాథుఁడు ప్రాజ్ఞుఁడు వాఁడె భూవరా. ౫౭
గీ. సములతోఁ జెల్మి సేయుట సమకులీన
కన్యల వివాహమగుటయు గారవమున
సములతో వ్యవహారంబు సల్పుటయును
సుజనసేవయు నివియశస్సుఖకరములు. ౫౮
గీ. ఇంచుకైనను నతిథికి నిచ్చి కుడుచు
నమితకార్యంబు సేసిననల్పసుఖము
ననుభవించును శత్రువులైనఁ దన్ను
నడుగ వచ్చిన నిచ్చునెయ్యము వఘనుఁడు. ౫౯
గీ. చేయఁదలఁచిన పని నెందుఁ జెప్పకుండు
చేయునది సర్వహితముగఁ జేయుచుండు
భూతతృప్తినిఁ జేయంగఁ బొంగుచుండు
సత్యమే పల్కు నెట్టైన సజ్జనుండు ౬౦
ఉ. జ్ఞాతులభీతికృద్విపిన జాతులశాపవిదగ్ధ పాండురా
ట్సూచితులద్వద్విపర్ధితుల కూరులనీ సుతబుద్ధిఁ జూడియో
భూతలనాథ రాజ్యమిడిపోవఁ జేసితి వేని సూర్యసం
స్ఫీతబహుప్రతాపతఁ బ్రసిద్ధిని గాంతువు ముజ్జగంబులన్. ౬౧
వ. గానసీ సకలమహీతలంబు నెల్ల రెండుభాగంబులు సేసి యొకభాగంబు నీపు
త్రులకు నొండకభాగంబు పాండుపుత్రులకు నిచ్చియిందా,దులకు దుర్నిరీ
క్ష్యంబగు సౌఖ్యంబున నుభవించుచు జగత్ప్రసిద్ధ ప్రఖ్యాతిం గాంచి సుఖం
బుండుమని ధృతరాష్ట్రునితో విదురుండు పల్కెనని చెప్పిన విని పిమ్మట జ
రిగిన వృత్తాంతంబంతయు సవిస్తరముగాఁ జెప్పుమనుటయు. ౬౨

మాలినీవృత్తము.

సకలభువనతాతా సర్వసంపత్ప్రదాతా
ప్రకటిత కరుణేక్షా భక్తరక్షాసుదీక్షా
సుకవినుతచరిత్రా సూర్యచంద్రాగ్నినేత్రా
సకలదురితహర్తా సర్వరక్షఃప్రహర్తా. ౬౩

గద్యము.

ఇది
శ్రీమత్పరమపవిత్ర
హారితసగోత్ర; మల్లాద్యన్వయ
సహస్రపత్త్ర పద్మమిత్రార్చిత సకల
తంత్ర రామస్వామి శాస్త్రి పౌత్ర వేద
వేదాంత జ్ఞాని శ్రీరామావధానిపుత్ర బుధవిధేయ
రామస్వామినామధేయానుజ సూర్యనారా
యణశాస్త్రి ప్రణీతంబయిన విదురనీతి
యందు ప్రథమాశ్వాసము
సంపూర్ణము.

శ్రీరస్తు.

విదురనీతి.

ద్వితీయాశ్వాసము.

క. శ్రీమన్నిర్జర మునిగణ, భూమీసురచింత్యమానపూర్ణానందే
చ్ఛామాత్రకృతజగత్త్రా, మామా యానామసూర్య మండలధామా. ౧

వ. దేవా వైశంపాయనుండు జనమేజయున కిట్లనిచెప్పం దొడంగె,

క. విదురయొకింతయు గావక, విదురునితో నిట్టులనియె విద్వచ్ఛ్రేష్ఠా
క్షుదమితసంతాపముళము, మొదవఁగహితభాషణముల నుడిగింపఁదగున్.

వ. నీవు ధర్మార్థ కుశలుండవు నయానయజ్ఞుండవు గాన పాపవిదగ్ధుండను
బాపకార్యసక్తుండనైన నాదుఃఖంబుపశమింపుమనటుల కౌరవశ్రేయ
స్కరంబయిన సకలకార్యజాతం బెఱింగింపుమనిన విదురుండు. ౪

గీ. ప్రియము శుభమైనఁ బాపంబు ద్వేష్యమైన
నడుగఁబడకుండఁ జెప్పుట సర్వ[illegible]ను
ధార్తరాష్ట్రహితంబగు ధర్మమెల్ల
నడిగితివి కానఁ జెప్పెద ననఘవినుము. ౫

క. వినుమీసదుపాయంబులఁ, దనయత్నము సెఱుఁగకుండఁ దాఁగఘటనచేఁ
బనులకు యత్నంబును జే, సిన నరుఁడిలఁ గార్యసిద్ధిఁ జెందు నృపా. ౬

గీ. అవనిసదుపాయయుక్తమై యధికయత్న
సహితమైనట్టి కార్యంబు జఱుగకున్న
బుద్ధిమంతుండయినయట్టి బుధవరుండు
వెతలఁ జెందఁడు దానికై విన్ననరేశ. ౭

గీ. ఎట్టిపనినైనఁ జేయగ నిచ్ఛగలుగు
వాఁడుతగుసాధనంబులు గూడపెట్టి
కార్యలాభమునంతయుఁ గాంచితనదు
ప్రజ్ఞ నరసి యొడంబడు వసుమతీశ. ౮

గీ. రాజ్యలోభముఁ జేసి ధరావరునకుఁ
దప్పుత్రోవను నడచుటతగదుముసలి
తనను హరియించుకరణియందమును వినుము
సిరిని హరియించు దుర్నీతి కురుమహీశ. ౯

గీ. భోజ్యమునభోజ్యమెఱుఁగక భూవరుఁడుస
కంటకంబైన రాజ్యంబు గాంతుక్రమింగ
నఱుగకదిహింసఁ జెందును సామిషంబు
గాలమునుమ్రింగు మత్స్యంబుకరణినాథ. ౧౦

గీ. పాదపముకడకుఁబోయి తత్ఫలముఁగోయ
ననుభవించును రసమువిత్తనమువలన
ఫలముఁ జెందును గాకతాఁ బచ్చికాయ
వలన రసబీజలాభము ల్వడయునెన్నృప. ౧౧

చ. కుసుమరసంబునొవ్వకయుఁగ్రోలుచునుండెడు తేటిపోలికన్
గుసుమగణంబు మాలకరిగోయువిధంబునఁ గార్యభాగము
రసిఫలమొందనొప్పపర రంజనసేయుచుఁ గాక భూమిలో
వసుమతినాథబొగ్గులకుఁ బండ్లతరుల్ తెగవ్రేయఁగూడునే. ౧౨

గీ. అధికబలశాలితోడఁ బోరాటఁదాను
సలుపకుండిన నష్టంబు సలుపఫలము
గాంచియత్నింపవలయును గానియెడల
ఫరుషకారంబు వ్యర్థమౌ బురుషవర్య. ౧౩

క. వ్యర్థక్రోధాయత్తుని, వ్యర్థానుగ్రహునిరాజు వదలుటయొప్పున్
వర్ధనకాములు భువినిని, రర్థకపుంస్త్వనివ్యాజిమ నతివలకరణిన్. ౧౪

క. లఘుయత్నమునకు సాధ్యమ
లఘుఫలమగుకార్యమును దలంచుచుమదిఁదా
నఘరహితంబుగఁ బ్రాజ్ఞుఁడు
లఘువుగయత్నంబుజేసి లభింగాచున్. ౧౫

క. నరనాథయొవఁడుబుజావుగ, నరుదెంచుచుఁదృప్తిఁ జేయునందఱకునుద
న్నరసినమాత్రింబున నా, నరపతినేర్పొల్పుచుంద్రు నరులెల్లఁదగన్. ౧౬

ఉ. తానధికప్రసన్నతమితంబుగ ధర్మముఁ జేయుచుండెడున్
దానము పెక్కు చేసినవిదల్చుచు నీచులభృత్యకోటికిన్
గానఁగవచ్చుఁ దాననలుకైవడి నిష్కరుణుండునైదయా
స్థానమువోలియుండు బరసాధ్యుఁడు గాడిలధీరుఁ డెప్పుడున్. ౧౪

గీ. మనముచేతనుదృష్టిఁ గర్మములచేత
సత్యసంభాషణములచే సర్వలోక
మెవఁడు హితమ్ముగఁ జేయునో పృథివినట్టి
మానవేశునిఁగొల్తురు మనుజులెల్ల. ౧౫

క. ఏన్నృపునిపరిజ్ఞఁ జూచుచు, మానవులెల్లన్ భయాబ్ధిమగ్నులగుదురో
యానరనాథుఁడె భుజముల, నూనున్ జతురబ్ధివేష్టి తోర్వీతలమున్, ౧౬

ఉ. ధర్మువుతప్పకన్యవసుధాతలమొందఁగ యత్నమొప్పునా
ధర్మమెతప్పకాత్మవసుధాతలపోషణ యత్నమొప్పెడున్
ధర్మయుతాంతరంగుని సదావరియించును లక్ష్మియెచ్చటన్
ధర్మమెయెచ్చటన్ జయమునావినవే ధృతరాష్ట్రభూవరా. ౨౦

క. ఇలలోనున్మత్తునిపలు, కులనైనన్ గుఱ్ఱడాడు కులుకుపలుకునే
నలుకకవినిసారముఁజా, ఖలనుండిపసిండికరణిలోఁగనవలయున్. ౨౧

క. పరులాడినపలుకులఁజా, నరయుచు సుగుణంబెకొను దదన్యమువదలున్
సరసుండెట్లనఁబొలములఁ, దిరుగుశిలాహారికరణి ధృతరాష్ట్రనృపా. ౨౨

గీ. పరిమళంబును జేసిగోవ్రజము నూచు
బ్రాహ్మణులుగాంత్రు వేదశాస్త్రములవలన
రాజులెల్లనుగాంత్రుచారవ్రజమున
చక్షువులచేతఁజూతురు జనములధిప. ౨౩

గీ. పశువులకుజలధరంబులు బాంధవులధి
పతులకెల్లను సచివులేబాంధవులిలఁ
బతులుబాంధవులగుదురు పడఁతులకును
వినుముబంధులు వేదముల్ విప్రులకును. ౨౪

సీ. ధర్మువుసత్యవర్ధనమున వర్ధిల్లునభ్యాసమున విద్యయతిశయిల్లు
నిర్మలత్వంబున నెగడు సౌందర్యంబు వృత్తిచేవంశంబు వృద్ధికెక్కు

ధాన్యరాశియుకొలతం జేసిపచ్చిల్లుకోశ్వరిబుబ్రతుకువ్యాగూమమునను
పోషణంబునగోసమూహంబురాజిల్లుఁ బతిభక్తినుతిఁగాంతురతివలెల్లఁ

గీ. గానఁగులవృత్తివిడిచిన మానవుని
వచ్చునో రాజ కడజాతివ్యాప్తికైన
వంశధర్మంబు విడచుట పాటిగాదు
ప్రాజ్ఞులకుచే వెమతియుఁ జెప్పంగవలెను. ౨౫

గీ. పరులధనము నధికబలము రూపంబును
జదువు యోగ్యతను యును సతతసుఖము
జూచి యెవఁడు మది నసూయఁజెందునో వాఁడు
ఘనమునవరు:గుంది మడియునధిప ౨౬

గీ. చేయఁదగనిపనులఁ జేయుట చేయంగ
వలయుకార్యములను వదలుటయును
అదనువిడి రహస్యంబుసెప్పుట యివి
లేనివాఁడు వ్యాధిలేనివాఁడు. ౨౭

క. ధనమునుజన సాహాయ్యం, బును విద్యయు మదము దెచ్చుమూఢులకిల స
జ్జనులకు విపరీతముగాఁ, గననవియేదమమునిచ్చు కౌరవనాథా. ౨౮

గీ. కౌరవేశ్వర వినుమెట్టికాలమునను
బనికి సైదైనఁదనకుఁదోట్పాటుకొలకు
బుధులచేఁగోరబడినట్టి మూఢజనులు
తమ్మునధికులుగామది దలఁచుకొంద్రు. ౨౯

క. సజ్జనులకు బాంధవులక, సజ్జనులకుఁగానిగతి విచారింపంగా
సజ్జను లేకురునాథా, యిజ్జగమున దుర్జనంబు లేర్పడరెపుడున్.

గీ. కలిమిగలవాఁడు పంచభక్ష్యములఁదినును
మధ్యముండిలఁదనకున్న మాత్రమనుభ
వించుచుండును లేనట్టి పేదవాఁడొ
గంజియేత్రాగిబ్రతుకును గౌరవేశ. ౩౦

ఉ. మేదినిసర్వసంపదల మీరెడువానికి నుత్తమాన్నమే
కాదదియింపుగాఁదిననఁ గాదదిజీర్ణముగాని భూమిలో

పిదపఁ గట్టి యున్న పొలము భేదించినదానిని వారిఁ జీవ్వ్వర్
వ్వాము పుగాఁ బెంతురు నృపాలక చూచితె కారతమ్యముల్. ౩౨

గీ. జీవనమువలని భయమును జెందఁ డేద
మధ్యముఁడు జెందును మరణభయము
యోగ్యుఁ డొదయుండునైన వరోత్తముండొ
పశువుపోకకుమిక్కిలి భయము జెందు. ౩౩

క. ఇంద్రియములను జయింపక, యింద్రియకృత్యముల యందు నీహ గలుగు భూ
మీంద్రులు లోకమున నణఁతురు, చంద్రాదిగ్రహములు డులచాప్పున భూపా

క. తవమున మఁదనకు వశ్యము, గనఁగానక స్వమంత్రితోఁడ కలహమఁ జెందుల్
మనుజాధిపుఁడ తేఁడరులకు, నవిశమ సాధ్యుండుగాడె యవనీనాథా. ౩౫

సీ. మనము జయించియింద్రియ సమాజము వశ్యముఁ జేయువాని దు
ర్జనము లెదుర్కొనన్ సళరచాపముగా నెదురేఁగువానిఁ జే
పనులను జేయఁబూనవి బాగుగ నారసిచేయువాని ధీ
రుని భజియింత్రు మంత్రులు బిరుల్ పగవారును బాంధవుల్ నృపా. ౩౬

క. ఆరదము దేహంబశ్వము, లరయంగా నింద్రియంబు లాత్మ డుపువాఁ
డురధికుఁడు పురుషుఁడందురు, వరవపండితులు విను మనడ పెంపువిధముల్.

క. ప్రథమము వశ్యునిఁ జేయుచు, రథచోదకువానిచేత రథ్యంబుల స
త్పథమున నడపించెడు నా, రథికుఁడె సుఖి యౌను లేకరథి యరయఁగన్.

మ. పరమార్థంబును ధర్మమున్ వదలుచున్ బంచేంద్రియాయత్తుఁడై
పరిగా నర్థమనర్థమున్ మఱియు కష్టంబున్ సుఖంబున్ మదిన్
జరబాధన్ స్వజయం బెఱుంగనివృతప్రాయున్ మనుష్యాధిపున్
సిరి ప్రాణంబు ధనంబు భార్యయును సంసేవించునే భూవరా. ౩౯

క. వలలోఁ జిక్కినబలవ, జ్జలచరములు త్రాళ్లు కొఱుకు చాడ్పున భూపా
బల కామక్రోధములను, ఖలగుణములు జ్ఞానగుణముఖండించుఁ దగన్. ౪౦

గీ. ఇంద్రియంబుల యోగిజయింప కాత్మ
కర్మములబద్ధుఁడై మోక్షగతిని జెంద

నటులనింద్రియవశ్యుఁడౌ యవనిపతియు
నాధిపత్యమువలన నిరాకుఁడగును. ౪౧

క. వినుదుర్జన సాంగత్యం బున సజ్జనులకును గీడు పొసఁగయునుకుష్కం
ధనములఁ గలసినయార్ద్రం, ధనములు దహియించుకరణి ధరణీనాథా. ౪౨

క. అనసూయత్వము శౌచం, బును సత్యం బార్జవంబు మునును స్థైర్యం
బును ప్రియభాషితశాంతం, బును నివి సజ్జనులయందు నలరాను నృపా. ౪౩

గీ. ధర్మపరిపాలనంబున ధరణిపతులు
ధర్మశుశ్రూషవలనను బడఁతులమిత
శాంతచిత్తంబువలన సజ్జనులు భువిని
గౌరవము గాంచుచుందురు కౌరవేశ. ౪౪

మ. చెలమింవాలిమి నైయ్యముం బగయుఁ దేజంబున్ యశోహానివృ
ద్ధిలయంబుల్ వెరవుల్ విజృంభణము బుద్ధిస్థైర్యముం గల్గయున్
గలుముల్ లేములు లగ్గులెగ్గులును బుణ్యంబుల్ మహాపాపముల్
బలుకల్ వచ్చును గాననింపొసఁగ సంభాషింపఁగా నొప్పెడున్. ౪౫

చ. పరశుకృపాణలూనమగు పాదపమేధితమై చిగుర్చు స
త్వరశరవిద్ధమూర్ఛితుఁడు ప్రాణము వెందియు జెందులోనికిం
జొరినశరవ్రజంబు కడుసూక్ష్మతఁదీయఁగవచ్చుగాని దు
ర్భరపరుషోక్తి శల్య మెదఁబాటిలినన్ మరలింపవచ్చునే. ౪౬

గీ. వదనమున నుండి వెడలు దుర్వాక్యశరము
లితరమర్మములం బడి యెఱుఁగఁబడిన
మానరాజ్యంబుల కుహానియౌను గాన
బండితుఁడు పరుషోక్తులఁ బలుకఁదగదు. ౪౭

చ. సకలనదీసముద్రములస్నానజపుణ్యము నొక్కవైపునన్
సకలజనంబు మెచ్చుకొను సంచరణంబును బెట్టి తూఁచినలో
నొకదెసఁ దూపరెండవది యొయ్యనద్రాలును గాన రాజ నీ
వు కొమరులన్ సుమార్గమునఁ బోయెడువారిని జేయు మేర్పడన్. ౪౮

చ. నరవరపుత్రసంతతిని న్యాయపథంబునఁ బెట్టిపాండుభూ
వరునిసుతాళికిన్ సగముపాలిసివైరము లేకయుండుమి
ద్ధరయశమెంతదాక విదితంబయి రాజిలునంతకాలమున్
సురపురమందునెల్లు మనుజుండనియందురు తత్వకోవిదుల్. ౪౯

గీ. వినుసుధన్వునితోడఁ గేశినికతమునఁ
బోరఁజెందు విరోచనుఁబుత్రునోటు
పఱిచి ప్రహ్లాదుఁడాడినపాడియైన
పూర్వకాలేతిహాసంబు బోధపఱుతు. ౫౦

చ. సురగరుడోరగాసురుల సుందరులన్ విజయించురూపమున్
గరచరణాననాంబకవికాసముచేమృదు పల్లవాబ్జసా
గరసుతమీనసంతతుల గర్వమణంచువిలాసమొప్పనా
చరణపతేత కేశిని ప్రశంసివికేశిని యోర్తురాజిలెన్. ౫౧

క. ఏవంవిధగుణకేశిని, భావమునన్ విప్రవరునిఁబతిఁగాఁగోనఁగా
భావించుచుండనొకమా, యావేశవిరోచనుండు నటకేతెంచెన్. ౫౨

క. ఆతరుణి యసురరూపుని, నాతనిఁగనిసంశయించి యడిగెనురక్షో
న్నేతవో నీవుధరాసుర, నేతవొ చెపుమనినసతఁడు నెయ్యముతోడన్. ౫౩

ఉ. నీరజపత్రనేత్రవిను నీకుజేఁగింతును మత్కులస్థితిన్
నీరజజాతవంశ నళినీహరిదశ్వసమంబు మత్కులం
బారయఁజాడుశాసనము నందఱుదాల్తురు శీర్షమందునన్
ధారిలలోననాకమున లేరుసమానులుఁ నాకుఁజూడఁగన్. ౫౪

చ. అనవినిపల్కెఁగేశిని ధరామరవర్యసుధన్వుఁడీగృహం
బున కరుదెంచు నేపతనిఁబోల్చినినుంగనుగొందు నీవరా
సనమునునిన్నుఁగూడి సుఖసంస్థితుఁడైననతండు విన్మస
జ్జనుఁడవవిప్రవర్యుఁడవె సత్యము నిన్వరియింతుపూరుషా. ౫౫

మ. ఇటులన్ మాటలచే విరోచనుని రేయిన్నిద్రఁబోఁజేసియా
కుటిలస్వాంతయుసంద్రవోయెనిశయున్ గోల్పోయె సప్తాశ్వుఁడున్
బటుభానుండయితూర్పునన్ బొడమెనప్పుడద్దిమేల్గాంచెనం
తట ధర్మాసనముఖ్యహస్తుఁడు సుధన్వశ్రేష్ఠుఁడేతెంచెడున్. ౫౬

ఉ. వచ్చినతోడనే ద్విజుఁడు కామిని దిగ్గనలేచి పాద్యముం
దెచ్చి పదంబులం గడిగి తీరిచి యర్ఘ్యము భూసురోత్తమా
యిచ్చట విశ్రమింపుమని హేమమయాసురపీఠమీయఁగా
నచ్చెరువొంది విప్రవరుఁ డా యబలామణితోడ నిట్లనెన్. ౫౭.

క. ఓసీ కేశిని రాత్రి చరాసనముంజూప నీకు న్యాయమ ప్రహ్లా
దాసురపుత్రుం డితఁడు సుశాసనమేచాలు నాకు ననదైత్యుఁ డనెన్. ౫౮

గీ. ఓ సుధన్వుఁడ నీకు దర్భాసనంబు ఫలకమాసన యోగ్యమై చెలఁగుఁగాని
యిట్టి హైమాసనంబున నింపుతోడ సమముగా నన్నుఁగూడుట చనదువినుము.

చ. అనవిని యా సుధన్వుఁడనె నారసమాసనయోగ్యులీ ధరన్
జనకులు పుత్రు లార్యులును సద్గుణులున్ సమవంశ్యులంద్రు కా
వునను సమంబుగాదు విను పుత్తడిపీఁటనొసంగి నాకు నీ
జనకుఁడు క్రిందలేడె మును సంస్కృతిలేదది నీకు బాలకన్. ౬౦.

చ. అనఁగ విరోచనుండనె నహంకృతితోడ ధరాసురాధమా
వినుము మదీయవంశమును వేఁడక నీకులమెవ్వరే నుతిం
చినను మదీయరాజ్యమును సింధుర సైంధవ గోగణంబులన్
ధనమును నీకు నొడ్డెదను దథ్యము రమ్ము పణంబిదేసుమా. ౬౧.

క. అన విని ధరణీసురుఁడనె ధన గజతురగాదిపణము ధర్మముగా దీ
మన ప్రాణంబులె పందెము జను మెవ్వరికడకునైన జవమున నిపుడే. ౬౨.

ఉ. భూసురుఁ డన్నప్రాణపణము న్మదిలోఁ దలపోసి వాఁడు నే
నేసురలేని మానుషులనేని యెఱుంగఁ దదన్యుఁ డెవ్వఁడే
నే సరియందు విప్రయని హీనతఁ బల్కు ద్విజుండు సత్యసం
భాసితుఁడైన నీ జనకుపాలికిఁబోవుద మిష్టమే యనెన్. ౬౩.

క. ఏవంవిధపణులై కోపావేశవిదూషితాత్ములయ్యును బ్రహ్లా
దావాసంబునకుం జని రా విప్రాసురులు నంత నాజ్ఞాని యనెన్. ౬౪.

శా. ఏమీ పుత్రధరాసురోత్తములతో నొప్పైన సంభాషణం
బామోదింపని నీవు సఖ్యము సుధన్వాభిఖ్యులోఁ జేయఁగా

నేమో కారణముండు మీస్థితియు నాకీక్షింపఁ గృద్ధంబుగా
పాముల్ గూడినయట్లు తోఁచెడును సంభాషింపుమీతథ్యమున్. ౧౫

క. అనఁ బుత్రుండనె నాకీ।తనికనుపణమొకటికలదు దానిం దీర్పన్
నిను మధ్యవర్తిఁ జేసితి।మి నిజంబే పల్కుమయ్య మేధదలిర్పన్. ౧౬

క. అన విని ప్రహ్లాదుండున్ । విను మాత్మజ విప్రవరుఁడు విచ్చేసె జవం
బున నర్ఘ్యంబును బాద్యం । బును దెమ్మని చెప్పు నంత భూదేవుఁ డనెన్. ౧౭

మ. అసురాధీశ్వర హృద్యఖాద్యములు పాద్యం బర్ఘ్యమున్ ద్రోవలో
న సమర్పించిరి మర్త్యులెల్ల మఱి యత్నంబేల నే నీతఁడున్
వసుధన్ విప్రుల లేక రాక్షసుల యెవ్వా రెక్కువోయంచు మా
యసువుల్ పందెము సేసికొంటిమట సత్యం బొప్పఁగాఁ బల్కుమీ. ౧౮

గీ. అనఁగఁ బ్రహ్లాదుఁడనె సుధన్వాఖ్యుతోడ
బ్రాహ్మణశ్రేష్ఠుఁడవు నీవు ప్రశ్నమేమొ
దుర్గ్రహంబగు నాకుఁ బుత్రుండొకండు
సందియంబిది నేనెట్లు చక్కఁబలుకు. ౧౯

క. అన విని విప్రుండనె నీ । ధనరాజ్యంబులను నిమ్ము తనయుని కది యొ
ప్పునుగాని వివాదము వై।పున నన్యాయంబుఁ బల్కఁ బోలదు వినుమా. ౨౦

క. నావుడు ప్రహ్లాదుండున్ । భూవిబుధా! భువి నసత్యములు వల్కెడువాఁ
డే కతలఁ జెందికుందునో । యావిధముం దెల్పుమయ్య యన నాతఁ డనెన్. ౨౧

సీ. జూదంబునందోడు జూదరికరణి సపత్నిపోరొందెడు పడతికరణి
శత్రువేష్టితుఁడగు క్షత్రియుకరణి దుర్భరభారమును మోయు పురుషుకరణి
నాఁకట బాధితుఁడగు పేదకరణిఁ గుసాక్ష్యంబుఁ జెప్పు నృశంసుకరణి
నరులతో నెయ్యంబునందు నజ్ఞానిరీతి దుష్టపుత్రుల గను శిష్టురీతి
గీ. వసుధనాశ్వాస నీ విప్రపక్షమందు । న్యాయమును బల్కనట్టి దుర్న్యాయపరుఁడు
దుఃఖమును జెందునని కోవిదులు వచింత్రు। కాన పుత్రార్థమనృతంబు కడకుఁ బోకు.

మ. అని విప్రోత్తముఁ డాడు పల్కు విని పుత్రా వీని మాతాపితల్
నను నీ మాతను మించువా రితఁడు గాన న్మించు నిన్వంశము

న్మనవంశంబునకంటె శ్రేష్ఠమగుట న్బ్రాహ్మణంబులన్ బ్రాహ్మణా
ర్యున కీవోడితివంచుఁ బల్కి దనుజేంద్రుం డిట్లనెన్ విప్రునన్. ౨౩

మ. ధరణీదేవ మహానుభావ సుతక స్త్రాంగనాపుత్రునిం
గరుణన్దానమునిమ్ము నాకు సుతుఁ డొక్కండంచుఁ బ్రార్థింప నాం
గిరసుం డాత్మఁ దలంచి సత్యమును బల్కె వీఁడటంచున్ దయన్
హరి దాసోత్తము చేఁతిలో సుతుని వాఁ డర్పించెనో కౌరవా. ౨౪

ఆ. కాన రాజ్యభాగ్యకాంక్ష చేతను బుత్ర
పక్షపాతమునను బాంధవులకుఁ
గీడుదలఁప కనృతమాడకుండితి వేని
సర్వమునకు శుభము సంభవించు. ౨౫

క. ఒరులకు లగ్గగు కార్యము । లరయం గావలయు మదిని నట్టి నరునకున్
గురువర సర్వార్థంబులు । కరామలకము విధమునను గన్పట్టు ధరన్. ౨౬

ఆ. ఒరుల మొఱఁగి కార్యమూహించు మాయావిఁ
బ్రాఁజదువులు క్రిందఁ బడఁగఁ ద్రోయు
పక్షయుగము వచ్చు పక్షులు నీడంబుఁ
గ్రిందఁ బడఁగఁ ద్రోయురీతి నధిప. ౨౭

గీ. చోరు జూదరి వణిజుని జ్యోతిషాగ
మాంతగు నసత్యవంతుని నాప్తమిత్రు
వైద్యు శత్రుని వ్యవహారవాదమందు
సాక్ష్యమునకెప్డు పిల్వఁగఁ జనదు భూప. ౨౮

సీ. పరదార రతుఁడును గురుతల్పగతుఁడును జారజాతాన్నముఁ గోరువాఁడు
విషముఁ బెట్టెడివాఁడు వేదనిందకుఁడును నాస్తికుండును గృహనాశకుండు
శిశుఘాతుకుఁడు శస్త్రజీవియు సోమవిక్రయియు మిత్రద్రోహకారకుండు
అనుపనీతుఁడు లంచమందెడువాఁడును శరణమొందినవానిఁ జంపువాఁడు
గీ. అమితకోపుండు కష్టంబులందు మున్న
వాని కెగ్గులు సేసెడువాఁడు ననఁగ

వీరలందఱు నిలఁ గురువీర వినుము
బ్రహ్మఘాతుకులకుఁ బోల్పఁ బరఁగుచుండ్రు. ౪౯.

క. రూపమును ముదిమి సంపదఁ । గోపము ధైర్యంబు నాశకులహీనుల దు
ష్ప్రాపకము శీలమును నారీపరత హరించుచుండు వ్రీడను భూపా. ౫౦.

గీ. చదువు దానంబు తపమును జన్నమనఁగ
నాల్గు నిహమందుఁ గీర్తిసంధాయకములు
సత్యమార్జవమానృశంస్యంబు దమము
ననఁగ నాల్గును స్వర్గలోకాధ్వములగు. ౫౧.

ఉ. ఎందువసింతు రార్యు లది యేసభ యాసభలోన నెల్లెడన్
బొందుగ ధర్మము న్బలుకఁబోయెడువారలె యార్యులంచు దా
మందురు ధర్మమెద్దియు నిజాంచితమో యది ధర్మమండ్రు ని
ర్ణీతముగాఁగ నే నిజము నిశ్చలమైనది సత్యమో నృపా. ౫౨.

క. జ్ఞానులకు గురువరుం డ । జ్ఞానులకు నృపాలవరుఁ డశక్యాఘచల
న్మానవులకు దండధరుం । డానతిఁ జేయుదురు వీర లవనీనాథా. ౫౩.

గీ. ఋషివరోత్తమ శక్తియుఁ జీవనదుల
వృద్ధియు మహాకులీనులవృత్తి రాజ
భావమును బంకజాక్షులభావ మేరి
కైన దుర్గ్రాహ్యమగుగాదె మానవేశ. ౫౪.

గీ. ధరణిసురపూజకుండును దాయభాగ
ధర్మవర్తనుఁడును రిక్తదానకరుఁడు
శౌరమను జేష్టమార్గానుపాలకుండు
నైన రాజు సుఖంబుగ నవని నేలు. ౫౫.

గీ. బుద్ధిమంతుండు సాధించు బుద్ధిచేత
బాహుబలుఁడు జయించు దోర్బలముచేత
యోగ్యుడైన నరేశుఁడు యుక్తిచేతఁ
గార్యసిద్ధిని బొందును గౌరవేశ. ౫౬.

ఉ. ధీరులు శౌర్యసంజ్వల దుదీర్ణ యశస్కులు యుద్ధమేదినీ
ధీరులు సత్యభాసురులు దేవసమానులు పాండుపుత్రులో
కౌరవనాథ తండ్రివలె గాంతురు నిన్నును నీవు పుత్రతన్
వారియెడన్ ఘటించి సగపాలిడి పొందుము సర్వసౌఖ్యముల్. ౫౭.

వ. ఇట్లు పలికిన నీతివాక్యంబులు విని ధృతరాష్ట్రుండు మదీయతాపోపశమం బగు నట్టుల నింక నయవాక్యంబులు పల్కుమనెనని చెప్పిన మీఁది వృత్తాంతంబు సెప్పుమనుటయు. ౫౮.

క. సురనరపూజితచరణా । కరుణావరణా సుమాళి కమలాభరణా
సరసీభవపతిపావక । సరసిభవామిత్రనయన సాగరశయనా. ౫౯.

గద్యము. ఇది శ్రీమత్పరమపవిత్ర హరితసగోత్ర మల్లాద్యన్వయ సహస్రపత్రపద్మమిత్రాధీతసకలతంత్ర రామస్వామిశాస్త్రిపౌత్ర వేదవేదాంతజ్ఞాని శ్రీ రామావధానిపుత్ర బుధవిధేయ రామస్వామినామధేయానుజ సూర్యనారాయణశాస్త్రి ప్రణీతంబయిన విదురనీతియందు ద్వితీయాశ్వాసము.

విదురనీతి

తృతీయాశ్వాసము

క. శ్రీనిగమాంతవచోగమ్యా! నిర్మలనిర్గుణా నిరామయ నిత్యా
మౌనీశహృదయశరణా! మానవశైలాది జంగమస్థిరరూపా. ౧

వ. దేవా వైశంపాయనుండు జనమేజయునకిట్లని చెప్పందొడంగె.

గీ. సాధ్యులకునత్రిసుతుండు హంసస్వరూపు
డతిమనీషుండు సెప్పిన యతులమైన
పూర్వకాలేతిహాసంబు బోధపడుతు
గానవినుమీని శ్రద్ధతోం గౌరవేశ. ౨

మ. శ్రుతిశాస్త్రస్మృతిపాఠతత్పరమునీశుద్ధస్వరూపా తపో
వ్రతనిష్ఠం దిమిమాకులంబు కడుసంభావ్యంబగుం గాన సర్వస
ద్గతిదంబైన నయంబు వల్కుమని సాధ్యవ్రాత మర్థింపగ
నతనూహ్యాండగుహాంసుండప్డు పలికెన్ ఏనావనోద్యోగియై ౩

క. వినుండీ సత్యము ధర్మం! బును ధైర్యంబును శమంబుం బొందుచు చిత్తం
బును శుద్ధిచేసి లోకం, బును దనవలెం జూచునట్టి పురుషుండు సుధియౌ. ౪

క. తానాడు పరుషవాక్యము! మానవహృదయముల నెల్లమడియించును దు
ర్జ్ఞానము తన్నణంగించును! గానమహాత్ముండు దానిగర్హింపందగున్. ౫

క. పరుండెవండైనం దన్నుంబలుబాధలం బెట్టిన దిట్టికొట్టినన్
బరుసంపుమాటలాడినను బ్రాణము దీయుటకుద్యమించినన్
గురుగతినాతనిం దలంచి కోపములేక సహించియున్నిటన్
ధరవానవుండు నోయతనిం దత్వవిదుండని యంద్రుపండితుల్. ౬

క. మౌనంబువరము సత్యము! మౌనంబునకంటె వరము మధునిజనయవా
క్యానిజముకంటె వరమగు! దానికినధికంబు సత్యధర్మవచనమున్ ౭

● భూమిలోన నెట్టి పురుషునిం గొల్చునో
గొనములట్టివబ్బును జనకును

దలంచి చూడ నిట్టి ధర్మంబు మనుజుల
భ్రమరకీటధర్మసమము గాదె. ౮

ఆ. గెల్వంబడక తాను గెల్వక పరకోప
పదముగాక కోపపదము గాక
భూషణంబుతోడ దూషణమున్ సరి
జూచువాండు దివిజముం జూచువాండు. ౧౦

క. ఒరులకుం గళ్యాణము మది! నరయుచు మార్దవము సత్యము మలతయొసంగన్
బరిభాషించు నెవండా! నరుండుత్తమపురుషుండంద్రు నయవేత్తలిలన్ ౧౧

ఆ. ఆడితప్పకుండు సర్థహీనవచంబు
లాడకుండ నెప్పుడాత్మకార్య
సాధనంబు గోరు స్వాంతరంగంబున మధ్యముండు నరుండమర్త్యులార. ౧౨

క. ఉపకృతి వమ్మనునుబరులకు! నపకృతి దలంచును జరించు నపమార్గమునన్
గుపితుండగు నెననికైమై! ప్రతిపదము గాడధమరుండ ధీయుతుండగుటన్ ౧౩

ఆ. కూరభావమునకు సూక్ష్మమనీషకు
ధనమునకును సత్వమునకునైన
దుర్లభార్థములును దోడనె సిద్ధించు
ధరమహాకులీనపరిచయమున.

క. అనిహంససిద్ధులకుం జెప్పిన నీతిని తత్త్వ దెల్పవిని కురుపతియున్
వినయముతో విదురుని యడి! గెనుగొప్పకులంబులెట్లు కీర్తింపంబడున్ ౧౪

వ. అనిన విదురుండు. ౧౫

చ. శమము తపంబునగ్నులును జన్నములుం కలిగొన్న వారిక
న్నము సలిలంబునిచ్చుటయు నమ్రత భూపణయుక్త కన్యదా
నమును బరాభివృద్ధి సహనంబును ధైర్యమునన్న యివ్విని
త్యము వసియించునెచ్చట నరాధిప యద్దిమహాకులంబగున్.

క. పిత్రాచారంబును వే! దత్రియబరనంబు సత్యతత్పరతయును
న్మిత్రస్నేహము పుణ్య! క్షేత్రగమనముండు నెచట శ్రేష్ఠకులమదే ౧౬

శా. దేవబ్రాహ్మణవృత్తిచౌర్యము ద్విజద్వేషంబు తన్నిందయున్
స్త్రీవిత్తాహరణంబు భూమిననితీ ప్రార్థచౌర్యంబుక

స్వాధికారియము వేదశాస్త్ర పఠనత్యాగంబు నేవంశమం
దావర్తించునో దానిదుష్కులముగా నార్యుల్ వచింత్రో నృపా. ౩౯

క. హితసంభాషణుఁడును సూ
నృతవాక్యుండైనను చేయు నెయ్యము వాఁడే
మతిమంతుఁడు బాంధవుఁడును
హితుఁడును సద్గతియు సత్కులీనుఁడు భూపా ౪౦

క. మానసతాపము వలనన్ జానను దలియించు రూపనశియించు బలం
బానశియించును నిద్రా హానిం గలిగించు దానికడ్డము కలదే ౪౧

క. వినుము మనస్తాపము కత మునఁ గృత్యములెల్లఁ బొందఁ బోసఁగ వుశోకోత్క్రిల్
వినిసంతసించుదురు కా వున శోకము విషువు మయ్య పూరువవర్యా. ౪౩

క. జననము మరణము సౌఖ్యం బును దుఃఖంబధికచింత మోదము పయశం
బును గీర్తియుఁ గ్రమముగ వచ్చును ధీరుఁడు మోదిగాఁడు శోకింపఁడటన్.

గీ. బలిభుజంబులు నెమ్ములపైకి జంబు
కంబులును మృగనాథుల కడకుఁ బోయి
నట్లు ధృతరాష్ట్ర ధార్తరాష్ట్రావళియును
బాండవులమీఁది కేగుట పరగుచుండు ౪౪

క. నరుఁడెనఁడు విడువకొప్పఁడు పరిచరులను భక్తజనులఁ బాలించునో యా
నరు నేయాపదలందును బరిచరభక్తాళి విడువ భయపడు నృపా॥

గీ. పరిచరుం డెవ్వఁ డధిపతి భావమరసి
సర్వకార్యంబులను వేగఁ జక్కఁ జేయు
హితము కర్తవ్యమును శ్రుతికింపునైన
పల్కుఁ బల్కును వానినిఁ బడయవలయు ౪౮

గీ. ఏవ్వఁ డాజ్ఞప్తుఁడై కార్యమీసడించు
నెదురుపల్కు దురభిమాన మెనఁదలంచు
ప్రాతికూల్యంబుగా నెప్డు పరగుచుండు
వానిశీఘ్రంబుగా రాజు వదలవలయు. ౫౦

క. చురుకుందనమును దెలివియు
కరుణయు పుంస్త్వంబు బలము కాంతియు దృఢతా

కృతవరహాస్యంబులు సెలగడు
నరుఁడొప్పెడు దూతయందు నయవేత్త లిలన్. ౫౧

క. పరగృహమున కతివేళం జరుగందగ దంగణంబు నందు నిశీథిని
దుర్దహోవందగ దధిపతి వరియించిన కాంతవలవవలదు నృపాలా. ౫౨

గీ. సిగ్గుగల్గెడు భూపతి సేవకుండు
పుత్రుఁడును భ్రాతనష్ట విభూతికుండు
బాలపుత్రులు గల్గెడు భర్తృహీన
వర్జనీయులు వ్యవహారవాదమందు. ౫౩

గీ. స్నానసంధ్యాదిహీనుండు సర్వవైరి
యమితభోజనపరుఁడు మాయావచరుడు
జీవహింసకుఁ డనృతోక్తి జీవనుండు
వీరిఁ జేర్పంగఁ దగదు నివేశమందు. ౫౪

క. కృపణునిఁ బరనిందకునిన్ విపినంబులఁ దిరుగువాని విద్యాహీనున్
గృపలేనివాని ధూర్తుని నెప్పుడును యాచింపఁ గూడదిలఁ గురునాథా. ౫౫

క. ధనమున జనసాహాయ్యము జనసాహాయ్యమున ధనము సంసిద్ధించున్
ఐనుమొక్కదాని నెడఁబా సీనవొక్కటి పొందరాదు సిద్ధము భూపా.

క. పదుగురకు సుభోదమునుదవ హృదయంబున కిష్టమైన కృత్యంబును జే
యఁదొడఁగి నారాయణునిన్ మదిదలఁచిన సిద్ధమగును మానవనాథా. ౫౭

క. కులవృద్ధియు పౌరుషమును బలము పరాక్రమము కృషియు బాండిత్యంబున్
గలనరునకు బ్రతుకుంగడ వలనిభయంబుంచ దెప్డు వసుధాధీశా ౫౮

ఆ. సూతసుతుఁడు నీదు సుతశతంబును బాండు
పుత్రపంచకంబు పొంది మైత్రి
సాగరాంబరంబు సర్వభూతలమును
గలసి యేలుటొప్పు గౌరవేశ. ౫౯

ఉ. కౌరవనాథ నీసుతులు గౌరవమొప్పఁగ బాండుపుత్రులం
జేరిచి భూమి నేలు బడిసేయుము నన్య భయంకరంబులౌ
కౌరవపుల్ వ్యాఘ్రములు కైవడి తాముపరస్పరాప్తులై
యారవిచంద్ర మిథరిణినంటబుగాంతు రుగాకకీర్తులన్. ౬౦

చ. బలములలోఁగనిత్యమగు బాహుబలంబు ద్వితీయమౌను మం
త్రులబలముల్ దృతీయమగు రొక్కము బల్మిపితామహాది వృ
ద్ధులబలమోధరాధిప చతుర్థమువంశబలంబు పంచమం
బిలమతిశక్తియౌ నివదఁజక్కఁగఁజూడ యథాక్రమంబుగన్. ౬౧

గీ. కానిమచ్చికలందు నారీరతి ప్ర
సంగములయందు వేదశాస్త్రములయందు
శత్రులందును సుఖమంను సర్పమందుఁ
బాల్గొనఁడగువాఁడు నచ్చికఁబడయఁడధిప. ౬౨

శా. ఉరగముపావకమును కే, సరియున్ మతిశాలియైన జ్ఞాతిసుతుండున్
నిరుపమశౌర్యులుకతమునఁ, బరిహాసింపంగఁ దగదుపార్థివముఖ్యా. ౬౩

చ. అనలముడాఁగియుండి సకలాగమగర్భములందు వాయుపీ
డనమున జలచలించెడుకుటంబుల రాపిడిచేఁ బ్రదీప్తమై
వనమునదహించురీతి శమవంతుఁడు కూరఁడుబుద్ధిశాలి జ్ఞా
తినరుఁడు వైరదీప్తుఁడయితీవ్రముగన్ బరిమార్చుదాయలన్. ౬౪

క. లత లెట్లువృక్షముల సం, గతిఁజెందకపెరుగకుండు కౌరవవరనీ
సుతులట్లపాండుభూపతి, సుతసాంగత్యంబులేమి సుఖమెఱవరిలన్.

వ. అనిచెప్పి వెండియు, ౬౬

సీ. పెద్దలేతెంచుచుండిన బిల్లవాని
ప్రాణములుమీఁదికెగయును బ్రథమమందు
నెదురుగానేగి యంఘ్రులకెఱఁగితిరిగి
ప్రాణములువాఁడు చెందును పార్థివేంద్ర. ౬౭

క. ఏవాఁడులోభిధనికుఁడు, భూవిబుధులకన్న పానపూజలొసంగం
డావానినార్యజనములు, జీవచ్ఛవమనుచు భువివచింతురుభూపా. ౬౮

ఆ. బ్రహ్మచర్యనియమ భంగుఁడు వైద్యుఁడు
కల్లుత్రాగువాఁడు గర్భహంత
క్రతుతులనమ్మువాఁడు చోరుఁడు క్రూరుఁడు
నతిథులైనను దగరర్చనింప. ౬౯

సీ. లవణమన్నంబు పాలు తైలంబుపెరుగు
తేనెమాంసంబుఫలములు తిలలుగుడము
చేయిరక్తాంబరంబులు నీరమాలివి
విక్రయింపంగఁ దగవెప్డు విప్రులకును. ౭౦

ఆ. హోమలోపములనుసెగ్గులగ్గలస్తుతి
ధిక్కృతులనుఁ దుల్యదృష్టిఁజూచి
యోపరహితుఁడయ్యుఁగుందని వాఁడునై
చెలఁగుభిక్షుకుండు సేవ్యుఁడధిప. ౭౧

క. నీవారాన్నాదుఁడునయ్యు, గావిష్టుండగ్నికార్యయతుఁడును సురభూ
దేవాభ్యాగతసేవా, భావుండగు తాపసుండు పావనుఁడధిపా. ౭౨

క. అనసూయుండుప్రియంవదుఁ, డునుమధురశాంతవాక్యుఁడునుధననియమం
బును గుప్తదారుఁడును స్త్రీ, జనమునకున్ వశుఁడుగాఁడు జగతీనాథా.

ఆ. సకలధర్మములకు సాధనభూతలు
ధర్మభక్తిపరలు పావనగుణ
లింతులుగృహమునకు నిందిరాతుల్యలు
గాన నెపుడు సతులఁగావవలయు. ౭౪

క. ఏవానిమంతనంబులు, భావింపఁగరావొ బంధుపరమిత్రులకే
నావాఁడుపెద్దకాలం, బీవసుధ సుఖంబుగాంచుఁ బృథ్వీనాథా. ౭౫

క. వనమందుఁగాని హర్మ్యం, బునఁగాని మహీధ్రపృష్ఠమునయైనన్ని
ర్జనగృహమందైనను మం, తనమూహింపంగఁ దగునుధరణీనాథా. ౭౬

ఉ. మంత్రణమాచరించు నెడమందులుగొందఱు రాజకీయ ద
ష్ట్రంత్రములందుఁదేరనియ శక్తులుగొందఱు దుష్టమానసుల్
మంత్రులుగొందఱుండెదరు మంత్రధనంబులఁగావదోషముం
గాంత్రునృపాలురట్లగుటగాంచి యమాత్యపదంబునీదగున్. ౭౭

క. వేదాధ్యయనముసేయుని, భూదేవుండఖిల కర్మములకున్ వలెస్నం
ధ్యాదులనెఱుఁగని మనుజుఁడు, మేదినిమంత్రిత్వమునకు మేల్కడఁడధిపా

సీ. స్థానవృద్ధిక్షయజ్ఞుండుసంధివిగ్ర
హస్థితిషాడ్గుణ్యవిదితాత్ముఁడనవనింద్య

తస్వభావుండునగుమంత్రితవశ్యకేని
సర్వభూతలమధిపతి సాధ్యమగును. ౬౯

క. ధనకోశము నెఱిఁగి తనం, తనదాఁగృత్యములఁగని ముదంబునుగోపం
బునుగాని వ్యర్థపుచ్చని, జనపతికేవశ్యమగు నుత్మాతలమెల్లన్, ౭౦

క. చామరమున ఛత్రంబున, నామమున మహోన్నతాసనంబునముదమున్
భూమీశుఁడొందిహితవి, ప్రామాత్యులతోడ ధనములందఁగవలయున్.

క. సతిమతిఁగనుబలిపండిత, మతిసెఱుఁగున్బండితుం డుసుమంత్రులమతిభూ
పతియెఱుఁగును భూమీశుల, మతిభూమీశుండెఱుఁగమనుజాధీశా,

గీ. శత్రుశేషంబు గలిగించుసర్వకాల
సర్వదశలందున పకృతినుర్విఁగాన
వధ్యుఁడైనట్టి శత్రుండువశ్యుఁడైన
వానిఁదప్పకచంపంగవలయుభూప, ౭౩

గీ. వృద్ధబాలాతురాతిథి విప్రులందు
గోపముంచుటకూడదు కోపిదునకు
ఖలహితంబగు నన్యాయకలహమందు
వాంఛవదలుట్టవలయును వసుమతీశ, ౭౪

గీ. బుద్ధివలనధనంబును బుద్ధిలేమి
నఖిలదారిద్ర్యమ్మునువచ్చు ననఁగ రాదు
కలిమిలేములుగతజన్మకర్మఫలము
లగుటజనులందుఁ బ్రత్యక్షమగుటకతన. ౭౫

గీ. ప్రియవచుండు కృతజ్ఞుండుభృత్యపాల
కుండు దక్షుండుసకలార్థకోవిదుండు
నైన భూపాలకుండు హీనార్థకోశుఁ
డైనజనులెల్లస్వాధీనులగుదురధిప, ౭౬

గీ. నూఱ్వురాత్మజులకు నోమునోచితేని
పెద్దకొడుకనునట్టి దుష్ప్రేమవదలి
జనులకహితుండునగు సుయోధనునివర్జ
నీయుఁగాఁజేయఁబాడియానీకుదేవ, ౭౭

ఆ. చెడుటకన్నసుఖముగు సిరిసిరియలదురఁ
సంపదన్నసుఖమగుత్క్షయముత్క్షయమె
చెడఁగనుండెనీను సిరిపెద్దకొడుకుచేఁ
గానవానివిడుట కార్యమధిప, ౭౮

వ. అనినధృతరాష్ట్రుండు,

క. నయమునుజ్ఞానముధర్మము, దయతోఁ జెప్పితివి గాని తనయునిస్నేహంబా
సీయునికిమృతినాకుసుడుప, వాయతోధర్మస్తతోజయో యనునుక్తిన్,

వ, అనినవిదురుండును,

ఉ. పాపపుబుద్ధివారి నపవాదకులన్ ధనవృద్ధిగర్వులన్
గోపయుతాంతరంగులను గొండెమునెప్పెడివారలన్ బర
స్త్రీ పరులన్ శఠాత్ములను బ్రీడయొకింతయు లేనివారినిన్
భూపరిపాలకా వినుము పోలదుపొందులఁ బొందుటెప్పుడున్ ౭౯

క. గుణహీనులైనవారలె, రణమునకొంటిల్వఁ దగరుధనశూరులు స
ద్గుణవంతులుకుంతీసుత, గణములేమని చెప్పవచ్చుమానవనాథా. ౮౦

ఉ. ఏనొకమాటసెప్పెదన దేమనినన్ యశమెల్లదిక్కులన్
గానఁగఁజేయుమార్గమును గాంతుమెయిందలఁపోసి పాండుభూ
జానిసుతాళితోరణము సల్పకసంధియొనర్చివారి యి
ష్టానుగతంబుగానడచు టందఱికిన్ శుభదాయకంబగున్, ౮౧

ఉ. దాయలతోడఁ బొందుసతతంబును బొందిసహప్రచారముల్
జేయుచునన్యవైరుల విశేషమదంబు లణంచుచుండిని
ర్భాయముగా జరించుటది మంచిదియైహికపారసౌఖ్యసం
దాయకులెంచిచూడ వసుధాధిప దాయలుగారెయన్నిటన్. ౮౨

ఉ. వారునువీరుయుద్ధమున వశ్యముగానొనరించిరేనిసా
పోరునవీరిచచ్చుటలు బోరునవీచ్చవిసోకఁగానెయో
కౌరవరాజనీమనము గ్రాగెడుమంచము నెక్కుదీవునీ
గౌరవమెల్లఁబోవునట్లు గానఁదలంపుము సంధిసేయుటల్ ౮౩

ఉ. నీసుతుఁడా సుయోధనుఁడు నిర్దయుఁడై మును జేసెగాదెకం
తీసుతపంచకంబునెడనేరముదానినిఁ దీర్చభాగముల్

సేసినసంగంబువారికిఁ జెందును సౌఖ్యము సత్యవాక్త్పసిధీ
శాసనబద్ధులౌ నరులు సౌఖ్యము నొందుట చిత్రమా నృపా. ౯౫

క. పాపోదయఫలకార్యము, నేపండితుఁ డెదఁ దలంపఁడే పాండునువా
డే పురుషుఁడు చేయునో వాఁ, డా పాపమువలన నరకయాతనము సేయుఁ గా.

క. శ్రుతవిజ్ఞానంబును బం, డితమైత్రియు సత్క్రమ మొక్కటియు లేదు బృహ
స్పతితుల్యుని కైనఁ గా, భూ, పతి ధర్మార్థములు తెలియ పద్ధతి భువిలోన్.

క. మతిచేత బుద్ధిచేతన్, శ్రుతిచేతన్ గనిగ్రహించి సొంపుగ వినిత
ద్గతి నెఱిఁగి చూచి మనుజుం, డితరులతో మైత్రిఁ జేయ నేగఁ గవలయున్.

క. వినయమునఁ దొలఁగు నపయశ, మనుపమశౌర్యంబువలన నణఁగు ననర్థం
బును శాంతివలనఁ గ్రోధము, వినుమాచారమున నౌ వ్యవిధము దొలఁగున్.

క. సుకులీనుం డైనన్ దుష్కులీనుం డైన నెవఁడు సజ్జనమర్యా
దకులోఁ బడునా డే మైత్రికి నర్హుం డగుఁ డు సత్యధీవరులు నృపా. ౧౦౦

క. ఏవానిరహస్యంబులు, భావంబులు కృత్యములును బ్రజ్ఞయరయఁగా
నేవాని మనము నకు సరి, గా వచ్చునో వారు మైత్రిఁ గలయుదు రధిపా.

గీ. ధార్మికుండు కృతజ్ఞుండు దైవభక్తి
పరుఁడు వశ్యేంద్రియుండు సద్వంశజుండు
సత్యవాక్యుండు మధురవాచాపరుండు
నైనమిత్రు నింపు పొందునకర్హుఁ డధిప. ౧౦౨

క. మత్తుల యెడ దుఃఖార్తుల, పొత్తున నాస్తికుల యెడఁగు పురుషుల యెడమూం
డ్యాత్తుల యెడఁ బరబాధక, వృత్తుల యెడలఁ జిని లువనెంచునె యొప్పుగన్.

క. అతిశూరుని మతిశాలినిఁ, గృతధర్ముని సత్యవంతుఁ గీర్తిపరుని స
ద్వ్రతకరుని సద్గుణాఢ్యుని, సతతము వరియించుఁ జలచ్చి స్వయముగ భూపా.

గీ. వీతిహోత్రఫలంబులు వేదములగు
సుగుణవృత్తఫలంబులు శ్రుతములగును
రతిఁ దనూభవఫలవతి రమణి యగును
దత్తభుక్తఫలంబగు ధనము భూప. ౧౦౫

ఆ. తాపసోత్తములకు దపము బలంబగు
బ్రహ్మవేత్తలకును బ్రహ్మబలము

దుష్టమార్గులకును దుష్కృతబలమంద్రు
సజ్జనులకు బలిమి శాంతి యగును.

ఆ. అన్నవస్త్రహీనుఁ డైన పేదను బోలి
విద్యరాని యట్టి విప్రుఁ బోలి
సంతతిరహితమగు సంగమంబును బోలి
రాజశూన్యమైన రాష్ట్ర మగును.

క. మదమును మోహంబలసత, హృదయ స్థైర్యంబు గోష్ఠియు ర్ష్యయు గర్వం
బుదయా శూన్యతయు ననివి, చదువఁ దలఁచు వానికుండఁ జనవు మహీశా.

గీ. నిత్యమొక్కటి ధర్మంబ నిత్యములు సు
ఖంబు దుఃఖంబు జీవమేకంబు నిత్య
మాను దేహంబ సత్వరంబు గాన భూప
నిత్యమైన పదార్థంబ నింద్య మగును.

గీ. దుష్టదాన కుభాషణదోషరహితుఁ
డతిథిగుర్వగ్ని దేవతాద్యర్చకుండు
స్నానసంధ్యాపరుఁడును సత్యభాషి
యైన విప్రుండు బ్రహ్మలోక్యుఁడౌను నృప.

క, వేదాధ్యయనకరుండును, గోదేవబ్రాహ్మణార్చకుండును యజ్ఞా
గ్న్యాదికరుండును రణని, ర్భేదితుఁడును రాజు స్వర్గప్రవిష్టుం డధిపా.

క, అవనిసురార్చన పరుఁడును, వ్యవహారన్యాయవర్తి వైశ్యుండుదగన్
సవనంబులఁ జూచుచుఁ దా, నవరించుచు శక్తి కొలఁది స్వర్గముఁ జెందున్.

క, ఉత్తమజాతీయులఁ, దనచిత్తమునం దలఁచి వారి సేవించుచు దు
ర్మత్తుడు గాక గ్రహించుచు, నుత్తమ వాక్యములు శూద్రుఁ డొందు దివంబున్.

వ, అని యీప్రకారంబుగా చాతుర్వర్ణ్యహితంబులగు నీతుల నెఱింగించి,

క, వీరానుజసహితుని దుశ్శైవరాంతకు నఖిలధర్మవైదుష్యుని భూ
భారవహునిఁ జేయుచుఁ గుం, తీరమణాగ్రజుని సుప్రతిష్ఠం గనుమా.

వ- ఇట్లు విదురుం డు సెప్పిన ధృతరాష్ట్రుండు ఓ మహానుభావా విదురా నీవు సెప్పి
న సకలధర్మంబులవలనఁ బాండవులయందు ఁ బక్షపాతంబు గల్గినను దుర్యో
ధనునియందుఁ గల ప్రేమ వారించుచున్నది; ఇఁక దైవంబును మీపలు

యొక్కైన శక్యంబె ఎట్లయినను నంగానిమ్ము నేను దైవంబుచే నమ్మియున్నా
నని చెప్పెనని వైశంపాయనుండు జనమేజయునకుం జెప్పుటయు,

క. సకలాంధారానిత్యా, యకలంకయ జన్మలయ నిరాధారపీఠీ
లకముఖ్య బ్రహ్మాలయ, యకలంకానందరూప హరిహరనాథా.

—※గద్యము※—

ఇది.
శ్రీమత్పరమ పవిత్రహరితసగోత్రమ
ల్లాఖ్యాన్వయసహస్రపత్రపద్మ
మిత్రాధీతసకలతంత్రరామ
స్వామిశాస్త్రిపౌత్రవేదవే
దాంతజ్ఞానిశ్రీరామావ
ధానిపుత్రబుధవిధేయ
రామస్వామినామధే
యానుజసూర్యనా
రాయణశాస్త్రిప్ర
ణీతంబయినవిదుర
నీతియందుతృతీ
యాశ్వాసము
సంపూర్ణము.

END OF TITLE